RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 08 -02 - 2024
సంపుటి: 1 | సంచిక : 264 | పేజీలు : 4 | వెల : 5/-

## మరిన్ని పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

- పెరిగిన గ్రూప్-1 పోస్టులు
- అదనంగా 60 ఖాళీలు గుర్తింపు
- భర్తీ చేసేందుకు సర్కారు గ్రీన్‌సిగ్నల్
- ప్రత్యేక నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు

3లో






# బ్ల(డ్)డీ బిజినెస్!

- రాజధాని నగరంలో రక్తం మరిగిన వ్యాపారులు
- మూసాపేట్ కేంద్రం రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా
- ప్లాస్మా బ్లాక్ దందా బట్టబయలు చేసిన డ్రగ్ కంట్రోల్
- పెద్ద మొత్తంలో ప్లాస్మా, సీరం నిల్వలు గుర్తించిన అధికారులు




హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది. కొంతమంది కేటుగాళ్లు రక్తంతో చెలగాటమాడుతున్నారు. బ్లాక్ మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాస్మాను అక్రమంగా కొనుగోలు చేసి లక్షలు సంపాదిస్తున్నారు. మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాపై ఉక్కు పాదం మోపుతున్నారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. హైదరాబాద్‌లో అడ్డగోలుగా జరుగుతున్న హ్యూమన్ ప్లాస్మా దందాకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు చెక్ పెట్టారు. గత కొన్నేళ్ల నుండి గుట్టుచప్పుడు కాకుండా మూసాపేట్ లో హీమో సర్వీస్ ల్యాబోరేటరీస్‌లో డీసీఏ తనిఖీలు నిర్వహించి భారీగా హిమాన్ ప్లాస్మా బ్యాగులు గుర్తించి, సీరం సైతం నిల్వలను సీజ్ చేశారు. ఒక యూనిట్ రూ.700కు కొని, రూ.3,800 కు ముఠా అమ్ముతున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మానవ రక్తం, ప్లాస్మా, సీరం నిల్వచేస్తున్న ఓ ఇంటిపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో వాటిని నిల్వచేస్తున్నట్టు గుర్తించారు. 2016 నుంచి కొనసాగుతున్న ఈ దందాకు సంబంధించి పలు కీలక వివరాలు సేకరించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోని వారికి మానవ రక్తం, ప్లాస్మా, సీరం అక్రమంగా విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభించాయి. అయితే డీసీఏ అధికారులు తనిఖీల చేసిన క్రమంలో విస్తుపోయే నిజాలను చూశారు. మూసాపేట్ భవానీ నగర్‌లోని ఓ రెసిడెన్షియల్ భవనంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న హేమో సర్విస్ ల్యాబోరేటరీస్ లో సోదాలు చేపట్టారు. భారీగా హ్యూమన్ ప్లాస్మా బ్యాగులను గుర్తించారు. అదే ఆవరణలో ఉన్న ఫ్రీజర్‌లలో సీసాల్లో నిల్వ చేసిన సీరం, మానవ రక్తం గుర్తించారు. ఆర్.రాఘవేంద్ర నాయక్ దీనిని నడుపుతున్నట్టు గుర్తించారు. రాఘవేంద్ర నాయక్ అనే వ్యక్తి స్వతహాగా ఫార్మసీ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వ్యక్తి కావడంతో రక్తానికి సంబంధించిన అవగాహన ఉంది. గత ఎనిమిదేళ్లుగా ప్లాస్మాను వివిధ బ్లడ్ సెంటర్‌ల నుండి సేకరిస్తున్నట్టు గుర్తించారు. అనధికారిక పద్ధతుల్లో వివిధ బ్లడ్ బ్యాంక్‌ల నుంచి రక్తం సేకరించి, దాన్నుంచి ప్లాస్మా, సీరం తీసి రీ ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో ఉన్న శ్రీకర హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, దారు ఉల్ షిఫాలోని అబిద్ అలీఖాన్ లయన్స్

మిగతా 4వ పేజీలో...

# దోచుకో.. దాచుకో!

- సొంత రాష్ట్రంలోనూ తగ్గని దోపిడీ
- పాలకుల బాటలో ప్రభుత్వ అధికారులు
- లెక్కకు మించిన ఆస్తులకు పడగలు
- ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- అక్రమార్జన కేసులతో గులాబీల్లో గుబులు
- తాజా మాజీ అధికారులపై కొనసాగుతున్న దాడులు



అప్పుడు ఆంధ్రోళ్లు మన సంపద దోచుకుపోతున్నారని ఉద్యమం చేసిన నేతలే.. ఇప్పుడు తెలంగాణను దోచుకున్నారు. దోచుకుంటున్నారు. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్‌పై ఏసీబీ దాడులతో బీఆర్ఎస్ డొంక కదులుతున్నట్లు తెలుస్తోంది. ఒక డైరెక్టర్ స్థాయి అధికారి ఇంట్లో కిలోలకు కిలోల బంగారం, నోట్ల కట్టలు, విలువైన వస్తువులు పట్టుబడడంతో అధికారులు కూపీ లాగుతున్నారు.

4లో



# బీజేపీకి బాబు మోహన్ రాజీనామా

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్ బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత కొంతకాలంగా పార్టీలో జరుగుతున్న పరిణామాలు తనకు నచ్చడం లేదని అన్నారు. ఆ అసంతృప్తితోనే బీజేపీని వదులుతున్నానని అన్నారు. బీజేపీలో వర్గ విభేదాలు ఉన్నాయని.. ఆ గ్రూపులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని బాబూ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ ను తాను ఆశించానని చెప్పారు. కానీ, అది తనకు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. జీవితంలో

మిగతా 2వ పేజీలో...



# ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సహించం

- ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సహించం
- టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరిక
- ఆస్పత్రిలో ఉన్న సిబ్బందికి పరామర్శ

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : దుండగుల చేతిలో దాడికి గురైన తమ సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్ పరామర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని టీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కండక్టర్,

మిగతా 2వ పేజీలో...

# పారదర్శకంగా ఖర్చు చేయాలి

- ప్రజలు, ఉద్యోగులిచ్చిన ప్రతీ రూపాయికీ లెక్క పక్కాగా ఉండాలి
- ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపు ప్రక్రియ నిరంతరం కొనసాగాలి
- హరితనిధిపై అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్ష



హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : పర్యావరణ పరంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులు పెను సవాలుగా మారుతున్నాయని, పచ్చదనం పెంపు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సచివాలయంలో ఇవాళ హరితనిధి విరాళాలు, వ్యయంపై మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి దాకా హరితనిధి కింద వచ్చిన విరాళాలు, ఖర్చు వివరాలను అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 2021 లో మొదలైన హరిత నిధి ద్వారా ఇప్పటి దాకా 69.21 కోట్ల రూపాయలు జమ అయ్యాయని వెల్లడించారు. ఇందులో 43 కోట్ల మేరకు పనులు మంజూరు అయ్యాయని, 29. 39 కోట్లు విడుదల కాగా, 18.72 కోట్ల రూపాయలు పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగతా పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. జిల్లాకు ఒకటి చొప్పున సెంట్రల్ నర్సరీల ఏర్పాటు, ఎవెన్యూ ప్లంటేషన్ కోసం పెద్ద మొక్కల పెంపకం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో మిగిలిన పనులు, దశాబ్ది సంపద వనాల పేరుతో సాగునీటి శాఖ పరిధిలో ఉన్న మిగులు భూముల్లో వనాల పెంపుకంపై ప్రధానంగా హరితనిధి ద్వారా వచ్చిన నిధులతో జరుగుతోందని వెల్లడించారు. ప్రజలు, ఉద్యోగుల నుంచి విరాళాల రూపంలో వస్తున్న హరితనిధిలో ప్రతీ రూపాయకూ పక్కా లెక్కలు ఉండాలని, పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంలో పనులు చేయాలని ఆదేశించారు. కేటాయింపులు, ఖర్చుకు సంబంధించిన వివరాలు ఆన్ లైన్ లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. వివిధ జిల్లాల్లో ఏర్పాటైన నర్సరీలు, జరుగుతున్న

మిగతా 2వ పేజీలో...

# వినరండహో!


### తెలంగాణలో నేతల తిట్ల దండకం

- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ బూతు పురాణం
- రాజకీయాల్లో సర్వ సాధారణమైన తిట్ల పర్వం
- స్థాయిని మరిచి నోటి దురుసు వెల్లగక్కుతున్న వైనం
- ఏపీని మించిన పదజాలంతో మాటల యుద్ధం
- నాయకుల తీరుతో విసుగుచెందుతున్న ప్రజానీకం
- భవిష్యత్ రాజకీయాల మనుగడ ప్రశ్నార్థకం



4లో

# ఆ ఒక్కరు ఎవరు?



- బీజేపీఎల్పీ నేత ఎంపికలో జాప్యం
- పోటీపడుతున్న ఆరుగురు ఎమ్మెల్యేలు
- ముందు వరుసలో రాజాసింగ్
- బడ్జెట్ సమావేశాల్లోగా పేరు ఖరారు?

3లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## మగవారి మెడ లో గోల్డ్ చైన్ లాక్కెళ్ళిన దుండగులు

**రంగారెడ్డి-ప్రభాత సూర్యుడు :** వనస్థలిపురం పిఎస్ పరిధిలోని సాహెబ్ నగర్ లో ఉదయం 6 గంటలకి పాలకు వెళ్లి తిరిగి వస్తుండగా బండారి గోవర్దన్ రెడ్డి (32) అనే వ్యక్తి కళ్ళలో కారం కొట్టి మెడలో నుండి తులం నర బంగారం చైన్ గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ వచ్చి స్నాచింగ్ కి పాల్పడ్డారు, అయితే కళ్లలో కారం చల్లిన వెంటనే బాధితుడు కళ్ళు మూసు కుని అరవడం తో దుండగులు పరారయ్యారు, బాధితుడు పోలీస్ లకి పిర్యాదు చేయటానిక మీడియా తో మాట్లాడటానికి తిరస్కరిస్తున్నారు,ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు బాధితుని వద్ద నుండి పిర్యాదు తీసుకున్నారు,సమీపం లోని సీసీ పుటేజ్ తనిఖీలు చేస్తున్నారు



ప్రభాతసూర్యుడు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హరీష్‌రావు తదితరులు

# ప్రజలను చైతన్య పరచడంలో పత్రికలది కీలక పాత్ర

- జర్నలిస్టులకు అండగా బిఆర్ఎస్ పార్టీ
- సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**ఇబ్రహీంపట్నం - ప్రభాత సూర్యుడు :** విశ్లేషణాత్మక కథనాలతో మారుమూల గ్రామాలకు కూడా సమాచారాన్ని చేరవేస్తూ, ప్రజలను చైతన్య పరచడంలో పత్రికలది కీలక పాత్ర అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ప్రభాత సూర్యుడు దినపత్రిక 2024 సంవత్సరపు నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే హరీష్ రావు హైదరాబాదులోని తన నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రిక ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా హరీష్ రావును శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు ప్రజలకు



హరీష్‌రావుకు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పత్రిక ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్

సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పండు, మండల సంయుక్త కార్యదర్శి మాడుగుల రవీందర్ గౌడ్, ప్రభాత సూర్యుడు దినపత్రిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ పి.బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా మజ్జిగ లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న లక్ష్మారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్ - ప్రభాత సూర్యుడు :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా పెద్ద అంబర్ పేట్ కు చెందిన మజ్జిగ లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మజ్జిగ లక్ష్మారెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాలతో డిసిసి వైస్ ప్రెసిడెంట్ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



డిసిసి ఉపాధ్యక్షుడు మజ్జిగ లక్ష్మారెడ్డి

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మజ్జిగ లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి, చెవుల చిరంజీవి, కౌన్సిలర్ పసుల రాజేందర్, పండుగల రాజు, బొర్ర సురేష్, గంట లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ ఖలీమ్, పొడిచేటి శ్రీనివాస్ గౌడ్, గంట శ్రీనివాస్ రెడ్డి, ఇటికల రాజిరెడ్డి, యంజాల సంజీవ, ఎం ఏ కరీం, బషీర్, యంజాల గిరి, సత్తార్, రఫిక్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి బాబు మోహన్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..



ఒక్కసారైనా తాను అక్కడి నుంచి ఎంపీగా పోటీ చేస్తానని, ఎన్నికల్లో గెలుస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. మరో పార్టీలో చేరే అంశంపై కూడా బాబూ మోహన్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. రాజకీయ భవిష్యత్తు గురించి ఏమీ ఆలోచించలేదని చెప్పారు. బాబూ మోహన్ ఆందోల్ ఎమ్మెల్యేగా గతంలో పని చేసిన సంగతి తెలిసిందే. తనను బీజేపీలో అవమానిస్తున్నారని.. తన ఫోన్ కూడా బీజేపీ అధ్యక్షుడు ఎత్తడం లేదని వాపోయారు. తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం లేదని.. అందుకే రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. రేపే తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపుతానని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గత అక్టోబరులో కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అదే సమయంలో ఆయనకు టికెట్ రావడంతో చల్లబడ్డారు. గత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన బాబు మోహన్.. మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక.. అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున దామోదరం రాజనర్సింహ విజయం సాధించిన సంగతి తెలిసిందేతాజా రాజకీయ పరిణామాల వేళ బీజేపీ అధ్యక్షుడి వ్యవహారంతో తనకు పొసగడం లేదని.. ఆయన బీజేపీ నుంచి పూర్తిగా తప్పుకోడానికి నిర్ణయం తీసుకున్నారు.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సహించం

మొదటిపేజీ తరువాయి..

డ్రైవర్ కు టీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని సజ్జనర్ వారికి భరోసా కల్పించారు. దాడిలో గాయాలైన కండక్టర్ రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఫరూక్ నగర్ డిపోనకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. తమ తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో కండక్టర్ రమేష్, డ్రైవర్ షేక్ అబ్దుల్ కి గాయాలయ్యాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈ నెల 4న జరిగిందీ సంఘటన. ఈ ప్రమాదంలో తమ సిబ్బంది ఎలాంటి తప్పులేదని, ఉద్దేశపూర్వకంగా సిబ్బందిపై దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. కేసు నమోదు చేసి.. నిందితులు మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీంలను సోమవారం అరెస్ట్ చేశారని వివరించారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న సిబ్బందిపై క్రికెట్ బ్యాట్ తో దాడి చేయడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని, హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు.

# పారదర్శకంగా ఖర్చు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

పనుల నాణ్యతను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ కు మంత్రి సూచించారు. పూర్తి అయిన పనుల ఆడిట్ నివేదికలను కూడా పరిశీలించాలని తెలిపారు. మంజూరై, పనులు మొదలు పెట్టని జిల్లాలను నుంచి నిధులను వెంటనే వెనక్కితీసుకుని, తాజా పనులకు కేటాయించాలని అన్నారు. తెలంగాణ నేల స్వభావానికి అనువైన చింత, వేప, రేల లాంటి చెట్లను రహదారుల వెంట నాటేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పీసీసీఎఫ్ (హరితహారం) సువర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వైకల్యం ఎక్కువుంటే స్లాట్ లేకుండా సర్టిఫికెట్ ఇవ్వాలి

**విహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్ళ జంగయ్య**

**యాచారం - ప్రభాత సూర్యుడు :** యాచారం మండల పరిధిలో కొత్తపల్లి,తక్కళ్ళ పల్లి,మాల్ గ్రామాలలో ఉన్న మంచానికే పరిమితమైన దివ్యాంగులను వి హెచ్ పి ఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య, సందర్శించారు. ఈ సందర్బంగా కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు రాణి,తక్కళ్ళ పల్లి గ్రామానికి చెందిన పంతం వెంకటయ్య,మాల్ గ్రామానికి చెందిన కొలన్ గంగమ్మ,దొంతరమోని క్రిష్ణ వీళ్ళల్లో ముగ్గురు పూర్తిగా మంచానికే పరిమితం అయ్యారు. తక్కళ్ళ పల్లి గ్రామానికి చెందిన పంతం వెంకటయ్య కు ఒక కాలు పూర్తిగా తొలగించారు. ఇతనికి డాక్టర్లు రిజెక్ట్ సర్టిపికేట్ ఇచ్చారు. ఎంతఘోరం చాల మంది సదరం సర్టిపికేట్స్ కు మీ సేవ దగ్గరికి వెలితే స్లాట్ బుకింగ్ అయిపోయాయని మీ సేవ నిర్వహకులు తెలుపుతున్నారని దివ్యాంగులు వాపోతున్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం క్షేత్ర స్థాయి పర్యటనలు అధికారులు చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని కాళ్ళ జంగయ్య తెలిపారు. ఇట్టి సమస్యలను పూర్తిగా పరిశిలించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ తీసుకొని వచ్చె శుక్రవారం వనస్థలిపురంలో జరిగే క్యాంపులో వీరికి స్లాట్ బుకింగ్ లేకుండా సదరం సర్టిపికేట్స్ ఇవ్వాలి లేదంటే జిల్లాలో తీవ్రవికలత్వంతో బాదపడుతున్న దివ్యాంగులతో సదరం క్యాంపును బహిస్కరిస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా డి ఆర్ డి ఓ ప్రభాకర్ ని ఇట్టి విషయం తెలపటానికి పలు మార్లు కలుద్దామని ప్రయత్నిస్తే 1 సంవత్సరం నుండి అపాయింట్ మెంట్ ఇవ్వలేదని సమస్యకు డి ఆర్ డి ఓ నిర్యక్షం కూడ కారణమని, సమస్యలను పరిష్కరించని అధికారి ఎందుకని వెంటనే బదిలి చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

# మార్కెట్ చైర్మన్ కోసం ఎమ్మెల్యేకు వినతి

**యాచారం - ప్రభాత సూర్యుడు:** యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన ముచ్చర్ల సంపత్ ని నియమించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని బుధవారం యాచారం మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే ఉంటూ ఏ ఎన్నికల వచ్చిన మల్ రెడ్డి రంగారెడ్డి కోసం నిరంతరం శ్రమిస్తూ పూర్తిసాయిలో పనిచేశానని తెలిపారు. నిత్యం నా బలం, నా ధైర్యం మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్ని ఒడిదుడుకులొచ్చిన నిన్నే నమ్ముకున్నాను. ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో భాగంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా దళిత బిడ్డగా అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడని మల్ రెడ్డి రంగారెడ్డి కొనియాడారు. సంపత్ సేవలు గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## ఖాళీ పోస్టుల సంఖ్య 563

- పెరిగిన గ్రూప్-1 పోస్టులు
- అదనంగా 60 ఖాళీలు గుర్తింపు
- భర్తీ చేసేందుకు సర్కారు గ్రీన్‌సిగ్నల్
- ప్రత్యేక నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు




హైదరాబాద్, ప్రభాతసూర్యుడు: తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విడుదల చేసిన 503 గ్రూప్-1 నోటిఫికేషన్‌కు అదనంగా మరో 60 పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో మొత్తం ఖాళీల సంఖ్య 563కి చేరినట్లయింది. ఈ పోస్టుల భర్తీకి అనుబంధ నోటిఫికేషన్ వెలువడనుంది. గతంలో 503 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ పోస్టులకు అదనంగా ఈ 60 పోస్టులను కలుపుతూ వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గానూ గతేడాది జూన్ 11న టీఎస్‌పీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే కోర్టు ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తాజాగా కొత్తగా 60 పోస్టులను మంజూరు చేయడంతో గ్రూప్-1 ప్రిలిమినరీ మళ్లీ నిర్వహించే అవకాశం ఉంది.తెలంగాణ ఏర్పడిన తర్వాత  తొలిసారిగా గతేడాది అక్టోబరు 16న తొలిసారి ప్రిలిమ్స్ నిర్వహించారు. తరువాత ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తరువాత మళ్లీ ఈ ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించింది. టీఎస్‌పీఎస్సీ వీరి నుంచి 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని ఈ ఏడాది జనవరిలో మెయిన్స్‌కు ఎంపిక చేసింది. జూన్‌లో ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూలు వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. అయితే ఈ తీర్పుపై టీఎస్‌పీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అది విచారణకు వచ్చి తుది తీర్పు రావడానికి ఎంత సమయం పడుతుందో అని పరీక్ష రాసిన నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. 2011లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్‌పై న్యాయవివాదాలు తలెత్తడంతో తీవ్ర జాప్యం జరిగింది. ఆ నియామకాలు 2018లో పూర్తయ్యాయి. తాజాగా వివిధ విభాగాల్లోని అదనపు ఖాళీలు గుర్తించిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిపాదనల వివరాలను టీఎస్‌పీఎస్సీ రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్లు, సర్వీసు నిబంధనలు, విద్యార్హతలు అన్నీ పరిశీలించిన తర్వాతే నోటిఫికేషన్ ఇచ్చే విషయమై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు గ్రూప్-1 నుంచి కిందిస్థాయి వరకు కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తే ఆయా ఖాళీల భర్తీకి ఎంత సమయం పడుతుంది? ప్రస్తుతం జారీ చేసిన వాటి నియామక ప్రక్రియ ఎంత వరకు వచ్చిందన్న విషయమై ఇప్పటికే నియామక సంస్థల నుంచి ప్రభుత్వం వివరాలు తీసుకుంది.తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్‌ను బదిలీ చేసి, ఆ స్థానంలో ఎస్సీ గురుకుల విద్యాలయాల కార్యదర్శి నవీన్ నికోలస్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 5న ఆయన బాధ్యతలు స్వీకరించారు. నికోలస్ గతంలో గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకుడిగా పని చేసినప్పుడు గురుకుల నియామక బోర్డు కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో గురుకుల పోస్టుల భర్తీ ప్రక్రియ పర్యవేక్షించిన అనుభవం ఉంది.

## ఖమ్మంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది ధర్నా

ఖమ్మం, ప్రభాతసూర్యుడు : ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ముందు అవుట్ సోర్సింగ్ సిబ్బంది  240 మంది ధర్నాకు దిగారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని ఆరోపించారు. చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ కాంట్రాక్టర్ కింద ప్రభుత్వ ఆసు పత్రిలో సిబ్బంది పని చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు కోటిన్నర పైగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం, కాంట్రాక్టర్ తమను ఇబ్బంది పెడుతుందని మండిపడుతన్నారు.

# ఆ ఒక్కరు ఎవరు?

- బీజేపీఎల్పీ నేత ఎంపికలో జాప్యం
- పోటీపడుతున్న ఆరుగురు ఎమ్మెల్యేలు
- ముందు వరుసలో రాజాసింగ్
- బడ్జెట్ సమావేశాల్లోగా పేరు ఖరారు?



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ బీజేపీలో శాసనసభాపక్ష నేత ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఒకరు కాదు ఇద్దరు కాదు.. పలువురు నేతలు దీనికి కోసం పోటీ పడుతున్నారు. సీనియర్లతో పాటు తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు దగ్గరపడుతున్నా, కాషాయ పార్టీ నేతలు మాత్రం తేల్చలేకపోతున్నారు. ఈ రేసులో గోషామహల్ నుంచి మూడుసార్లు గెలిచిన రాజాసింగ్, నిర్మల్ నుంచి రెండుసార్లు గెలుపొందిన ఆలేటి మహేశ్వర్ రెడ్డితోపాటు తొలిసారి గెలుపొందిన కామారెడ్డి శాసనసభ్యుడు వెంకట రమణారెడ్డి , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. గత డిసెంబర్‌లోనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణలో పర్యటించారు. అప్పుడు శాసనసభాపక్ష నేత అంశం కొలిక్కి వస్తుందని నేతలు భావించిన నేతలకు నిరాశే ఎదురైంది. అమిత్ షా ఎటు తేల్చకుండానే ఢిల్లీ వెళ్లిపోయారు. దీంతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయసేకరణ నిర్వహించారు. నేతల అభిప్రాయాన్ని హైకమాండ్ కు పంపారు. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చర్చించిన బీజేఎల్పీ నేతను ప్రకటించనున్నట్లు తరుణ్ చుగ్ వెల్లడించారు. గురువారం నుంచి రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు మరో రోజే మిగిలి ఉన్నప్పటికీ...ఇప్పటికి అసెంబ్లీ పక్ష నేతను ఎంపికపై నిర్ణయాన్ని తీసుకోలేకపోతోంది. వరుసగా మూడుసార్లు గెలిచిన రాజాసింగ్...ఈ పదవికి ఆశలు పెట్టుకున్నారు. నగరం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న టి.రాజాసింగ్ పార్టీలో సీనియర్ ఎమ్మెల్యే. అయితే ఆయనకు తెలుగుపై పట్టులేకపోవడం మైనస్ మారనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఏలేటి మహేశ్వర్‌రెడ్డినిర్మల్ నుంచి రెండు పర్యాయాలు గెలుపొందారు. అయితే ఆయన ఎన్నికల ముందు కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి పోటీ పడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించారు. జెయింట్ కిల్లర్ గా ఆయనకు పేరుంది.  రమణారెడ్డి తొలిసారి ఎమ్మెల్యేగా గెలవడం మైనస్ అవుతున్నట్లు తెలుస్తోంది. ఆయన తో పాటు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిలు బీజేఎల్పీ పదవికి ఆశలు పెట్టుకున్నారు. శాసనసభ కార్యకలాపాలపై అవగాహన, వివిధ అంశాలపై పట్టు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉండాలి. అధికార పార్టీకి ఎప్పటికపుడు కౌంటర్లు ఇవ్వాల్సి  ఉంటుంది. ఈ నేపథ్యంలో చురుగ్గా స్పందించగలిగే నేతకే బీజేఎల్పీ బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయంతో పార్టీ నేతలున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తే బీసీ నేతను సీఎం చేస్తామని ప్రకటించింది. దీన్ని బీసీ ఎమ్మెల్యేలు ఇపుడు లేవనెత్తుతున్నారు. బీజేఎల్పీ నేతగా బీసీ ఎమ్మెల్యేకు అవకాశం కల్పించాలనే డిమాండ్ పార్టీలో వినిపిస్తోంది. బీజేపీ తమ నాయకుడ్నిఎపుడు తేలుస్తుందో వేచి చూడాలి.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

### నిర్వహణపై సమీక్ష

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశం జరిగింది. గురువారం నుండి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి,అసెంబ్లీ,ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం ఆన్‌లైన్ సేవలను ప్రారంభం

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి  కొండా సురేఖ అన్నారు. జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సురేఖ  ప్రారంభించారు. తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్సైట్ లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క సారలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ (ఆన్లైన్, ఆఫ్ లైన్), టి యాప్ ఫోలియో (ఆన్లైన్), పోస్టల్ డిపార్ట్మెంట్ల (ఆఫ్ లైన్) ద్వారా ఎవరి పేరు మీదైతే  బంగారం సమర్పించాలనుకుంటున్నారో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తున్నది. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు,  దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6 వేల కేంద్రాలు) ఈ సేవలను అందిస్తాయి. దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుంది.



బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా  డబ్బులు చెల్లించినట్లైతే, పోస్టల్ డిపార్ట్ మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల షెడ్యూల్ లోపే హామీలన్నీ అమలు చేసి తీరాల్సిందే.

హుజూరాబాద్- ప్రభాతసూర్యుడు : హుజూరాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామం లో ఎంపి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయడమే గావ్ చలో అభియాన్ లక్ష్యం. రంగాపూర్ గ్రామంలో ప్రజలతో మమేకమయ్యాను? సమస్యలు అడిగి తెలుసుకున్నాను. కేంద్ర అభివృద్ధి పథకాలతోపాటు గ్రామానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను ప్రజల ముందుంచినానని అన్నారు.

10 ఏళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలే. కొత్త రేషన్ కార్డుల కోసం 10 లక్షల కుటుంబాలకుపైగా ఎదురు చూస్తున్నాయి. కొత్త ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారందరికీ ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలి. యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోనే కొత్త రేషన్ కార్డులివ్వాలని అన్నారు.   200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ను వాళ్లకు కూడా అందించాల్సిందే. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఈనెలలోనే ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం వుంది. ఈ విషయం ప్రజలందరికీ తెలుసు. ఈలోపే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరాల్సిందే.

షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకుని ప్రజలను మోసం చేస్తే ఊరుకోం. ఎకరానికి రూ.15 వేల రైతు బంధు ఇస్తానన్న హామీని అమలు చేయాలి. మహిళలకు రూ.2,500లు, రూ.4 వేల పెన్షన్, ఇండ్ల స్థలంతోపాటు రూ.5 లక్షల సాయం, రూ. 2 లక్షల రుణమాఫీ హామీలను అమలు చేయాల్సిందే. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలి.... 317 జీవోను సవరించాల్సిందే. మీరు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడానికి మీ దగ్గరున్న ప్రణాళిక ఏమిటో ప్రజల ముందుంచండి. మీరే రాష్టంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసిందని మీరే అన్నారు. హామీలు కూడా మీరే ఇచ్చారు. వాటిని ఎట్లా అమలు చేస్తారో  అసెంబ్లీ వేదికగా ప్రజల ముందుంచాలి. ఆరు గ్యారంటీల అమలుతోపాటు మేనిఫెస్టో



హామీల అమలు కోసం అసెంబ్లీని వేదికగా ఉపయోగించండి. అట్లాగాకుండా ఒకాయనేమో అసెంబ్లీలో మీ సంగతి చూస్తానంటడు.. ఇంకోకాయనేమో నన్ను టచ్ కూడా చేయలేవని అంటడు. అసెంబ్లీ వేదికగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తే ప్రజలకు ఏం లాభం? ప్రజల సంగతి ఎవరు తేల్చాలి. వాళ్లకు ఇచ్చిన హామీలను అమలు చేసే దెవరని అడిగారు.   మీరు ఒకరికొకరు తిట్టుకోవాలని, కొట్టుకోవాలని అనుకుంటే... మేమే పరేడ్ గ్రౌండ్ వేదికగా ఏర్పాట్లు చేస్తాం... ఎవరేందో తేల్చుకోండి. కానీ అసెంబ్లీని మాత్రం తిట్టుకోవడానికి ఉపయోగించొద్దని కోరుతున్నా...

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకరికొకరు తిట్టుకుంటూ వ్యూహాత్మకంగా ప్రజల ద్రుష్టిని మళ్లించడమే ధ్యేయంగా పెట్టుకున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే... హామీల అమలుపై ద్రుష్టి మళ్లించాలని కాంగ్రెస్,  గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టిని మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్ర ప్రజలారా... రెండు పార్టీల డైవర్ట్ పొలిటిక్స్ ను గమనించాలని, జాగ్రుతం కావాలని కోరుతున్నా. కొందరు నేతలు హద్దు మీరి అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నరు. ఇది ఏమాత్రం తగదు.ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం మనందరిపైనా ఉంది. సీఎం పదవిని చెప్పుతో కొడతానని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం కరెక్ట్ కాదు.. బీఆర్ఎస్ పార్టీ అహంకారపూరిత వైఖరిని ఇట్లాంటి మాటలే నిదర్శనం. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈనెల 10 నుండి మేడిపల్లి నుండి ప్రజాహిత యాత్ర చేస్తున్నాం. గ్రామాల్లో పాదయాత్ర చేస్తాం.. ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెహికల్ లో వెళతాం. ఈనెల 15 వరకు ప్రజాహిత యాత్ర తొలిదశ పూర్తి చేస్తాం. ఈనెల 20 నుండి మలి దశ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తాం. దేశమంతా మోదీ గాలి వీస్తోంది... సర్వే నివేదికలన్నీ బీజేపీ గెలుస్తుందని చెబుతున్నాయి. తెలంగాణలో 17కు 17 స్థానాలు గెలుస్తామని అన్నారు.వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నడైనా ప్రజలను కలిశారా ? పైసలు సంపాదించుకోవడం, కేసీఆర్ కుటుంబానికి దోచి పెట్టడం తప్ప సాధించిందేమిటి ? కరీంనగర్ వరంగల్ హైవే నిధులు ఎవరు తెచ్చారు? సిద్దిపేట ఎల్కతుర్తి హైవే నిధులెవరు తెచ్చారు ? స్మార్ట్ సిటీ నిధుల రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తే ఎందుకు నోరు విప్పలేదు? వినోద్ కుమార్ వంటి అహంకార భావజాలమున్న కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేయడానికి నేను ప్రజా సంగ్రామ యాత్ర చేసిననాని అన్నారు. నీ బంధువు కేసీఆర్ సీఎం అయ్యాక... నువ్వు ప్రజలకు చేసిందేమిటని నిలదీసారు.  వినోద్ కుమార్ స్వయం ప్రకటిత మేధావి... నీ మేధావి తనం కరీంనగర్ ప్రజలకు ఏమైనా ఉపయోగపడిందా ? వినోద్ కు నిజంగా తెలివి ఉంటే... రాష్ట్రమంతా ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకుని మాట్లాడు. కేసీఆర్ ఫాంహౌజ్ దాటి రాకుంటే... ఎన్నడైనా అడిగివా ? బండి సంజయ్ కు సొంత వ్యాపారాల్లేవు... బండి సంజయ్ 24 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నడని అన్నారు.

రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన పోరాడింది బండి సంజయ్. ప్రజల కోసం యుద్ధం చేస్తే 100కు పైగా కేసులు బండి సంజయ్ పై పెట్టిందెవరు ? నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగుల పక్షాన కొట్లాడితే కేసీఆర్ కుట్రల వల్ల బండి సంజయ్ ను జైలుకు పంపిన సంగతి మర్చిపోయినవా ? కేసీఆర్ ను ఫాంహౌజ్ నుండి ప్రజల్లోకి గుంజుకొచ్చిందెవరో అందరికీ తెలుసు. అసలు వినోద్ కుమార్ లోకల్ కానే కాదు... నువ్వు నిజంగా లోకల్ అయితే కరీంనగర్ ప్రజల పక్షాన ఎందుకు కొట్లాడలేదు ? కేసీఆర్ కు రైట్ హ్యాండ్ నువ్వే కదా.... కష్టాల్లో ఉన్న ప్రజలను ఎందుకు ఆదుకోవడం లేదు ? నాకు ఈటలతో సహా ఎవరితోనూ విబేధాల్లేవు. పార్టీ ఆదేశాల మేరకు పనిచేయడమే తప్ప మరో ఆలోచనకు తావివ్వను. ఈటల సీనియర్ నేత...అనుభవమున్న నేత కాబట్టి హుజూరాబాద్ లో ఎన్నికల ప్రచారానికి రాలేదు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**కరీంనగర్- ప్రభాతసూర్యుడు :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో బుధవారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుండి విజయవాడ వెళుతున్న కారును టిప్పర్ ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్‌కు చెందిన కొమురమ్మ, ప్రభాకర్, సదానందం, గీత అనే నలుగురు విజయవాడలో లారీ కొని తీసుకొనిరావడానికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న కొమురమ్మ, ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందగా గీత పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు. సదానందానికి స్వల్ప గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న వారిలో తల్లి కొమురమ్మ, కొడుకు సదానందం, కూతురు గీత కాగా మృతి చెందిన ప్రభాకర్ బంధువుగా తెలుస్తోంది.

# సంపాదకీయమ్..

## పరీక్షాపత్రాలు లీక్ చేస్తే చిత్తడి చిత్తడే

పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడేవారిపై కేంద్రం ఉక్కుపాదం మోపనుంది. లీకుల ముఠాలు, మాఫియాపై కొరడా ఝుళిపించబోతోంది. అక్రమార్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. నేరం నిరూపణ అయితే, గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, కోటి రూపాయల వరకు జరిమానా విధించనుంది. ఈ మేరకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును ప్రవేశపెట్టడం ఆసక్తిగా మారింది.పరీక్షల్లో జరుగుతున్న మోసాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లును ఫిబ్రవరి 5న పార్లమెంటులో ప్రవేశపెట్టింది. పాఠశాల పరీక్షలు, కాలేజీల్లో ప్రవేశ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే పరీక్షలు, ఇలా వేటిలోనైనా సరే పేపర్ లీకేజిలు, తదితర మోసాలకు పాల్పడితే కఠినంగా శిక్షించడం కోసం ఈ బిల్లును రూపొందించింది. పరీక్షలు రాసే విద్యార్థులను ఈ బిల్లు లక్ష్యంగా చేసుకోలేదు. పరీక్షా పత్రాలను లీక్ చేయడం, ఆన్సర్ షీట్లను ట్యాంపర్ చేయడం, ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై పరీక్షల్లో మోసాలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడే మాయగాళ్లను శిక్షించడమే లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుంది. కొత్త చట్టం ద్వారా ఇలాంటి నేరాలకు పాల్పడేవారు ఇకపై గరిష్టంగా పదేళ్ల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది.కొత్త చట్టం ద్వారా నిందితులు లేదా అనుమానితులకు పోలీసులు ఎలాంటి వారంట్ అవసరం లేకుండానే అరెస్టు చేయవచ్చు. ఈ చట్టంలో పొందుపర్చిన అన్ని నేరాలను కాగ్నిజబుల్, నాన్-బెయిలబుల్, నాన్-కాంపౌండబుల్‌గా పేర్కొన్నారు. అంటే ఈ నేరాలకు పాల్పడ్డవారు నేరుగా బెయిల్ పొందలేరు. అలాగే రాజీ కుదుర్చుకునే అవకాశం కూడా లేదు"పరీక్షలు అంటేనే విద్యార్థులు లేదా అభ్యర్థుల ప్రతిభా సామర్థ్యాలను గుర్తించేందుకు ఉద్దేశించినవి. అలాంటప్పుడు వారిలో కొందరు మోసపూరితంగా అడ్వాంటేజి తీసుకుంటే దేశానికి, దేశాభివృద్ధికి మంచిది కాదు" అని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ తెలిపారు. మోసపూరితంగా సదరు వ్యక్తులు టాప్ ర్యాంకులు సాధించవచ్చు. కానీ వారి వల్ల దేశానికి ఏమాత్రం ఉపయోగం ఉండదు అని సూత్రీకరించారు. అసమర్థులు పదవులు పొందితే దాని వల్ల సమాజానికి నష్టం కూడా వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో పోటీ పరీక్షల్లో జరిగే మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ శాఖ సహాయ మంత్రి చెబుతున్నారు. పరీక్షలు నిర్వహించే సంస్థల్లోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు థర్డ్ పార్టీ ఏజెన్సీలు (డిజిటల్ ప్లాట్‌ఫాంలు, పోటీ పరీక్షలు నిర్వహించే సంస్థలు) కూడా లీకేజిలకు పాల్పడితే శిక్షార్హులు అవుతారని కొత్త చట్టం స్పష్టం చేస్తోంది. పార్లమెంట్ ఉభయ సభల్లో పాసై, రాష్ట్రపతి ఆమోదం కూడా పొందిన తర్వాత ఒక హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలను లోపభూయిష్టంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధ్యయనం జరుగుతుంది. అత్యంత భద్రతావ్యవస్థ కల్గిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించడం, లోపరహిత ఐటీ సెక్యూరిటీ సిస్టమ్స్, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ నిఘా, పరీక్షా కేంద్రాల డిజిటల్, ఫిజికల్ మౌలిక వసతుల విషయంలో కనీస ప్రమాణాలపై ఈ కమిటీ సిఫార్సులు చేస్తుంది.కొత్త చట్టం పరిధిలో ప్రస్తుతం 5 ప్రభుత్వ రంగ సంస్థలను చేర్చినప్పటికీ, భవిష్యత్తులో ఈ జాబితాలో మరిన్ని సంస్థలను చేర్చే వెసులుబాటు కూడా పొందుపరిచారు. ప్రస్తుతం యాంటీ-చీటింగ్ బిల్లులో ఉన్న సంస్థలు?01. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (సివిల్ సర్వీస్ పరీక్షలు నిర్వహించే సంస్థ)02. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (కేంద్ర మంత్రిత్వ శాఖల్లో సిబ్బంది, సబార్డినేట్ కార్యాలయాల్లో సిబ్బంది నియామకాలు జరిపే సంస్థ)03. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (భారతీయ రైల్వేలో కొన్ని రకాల పోస్టులకు నియామకాలు జరిపే సంస్థ)04. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాకింగ్ పర్సన్నల్ సెలెక్షన్ (స్టేట్ బ్యాంక్ మినహా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది నియామకాలు జరిపే సంస్థ)05. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం పోటీ పరీక్షలు నిర్వహించే సంస్థ)ప్రభుత్వ పరిధిలో ఉన్న ఈ సంస్థల్లో ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా చేయడం కోసం కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇదే తరహాలో రాష్ట్రాలు సైతం కొత్త చట్టాలను తయారు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. కొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన తర్వాత ఇప్పటి వరకు గ్రూప్-1 సర్వీస్ పరీక్షలను నిర్వహించలేకపోవడం, నిర్వహించే ప్రయత్నంలో పేపర్ లీకేజి ఘటనలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడాయి. నేరుగా ఈ చట్టం పరిధిలోకి ఆయా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను తీసుకురావడమా లేక రాష్ట్ర పరిధిలో వర్తించేలా అసెంబ్లీలో కొత్త చట్టాన్ని తీసుకురావడమా అన్న విషయంపై రాష్ట్రాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వినరండహో!

## తెలంగాణలో నేతల తిట్ల దండకం



- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ బూతు పురాణం
- రాజకీయాల్లో సర్వ సాధారణమైన తిట్ల పర్వం
- స్థాయిని మరిచి నోటి దురుసు వెళ్లగక్కుతున్న వైనం
- ఏపీని మించిన పదజాలంతో మాటల యుద్ధం
- నాయకుల తీరుతో విసుగుచెందుతున్న ప్రజానీకం
- భవిష్యత్ రాజకీయాల మనుగడ ప్రశ్నార్థకం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** రండ.. ఈ పదం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు సీఎంలు ఉపయోగించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. కేంద్ర మంత్రి, బీజేపీ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఇలాంటి రండ మంత్రి మనకు అవసరమా అని ఓ ప్రెస్‌మీట్‌లో ప్రశ్నించారు. కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన కిషన్‌రెడ్డి.. కేసీఆర్ వాడిన భాషను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో గతంలో కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి దుర్భాషలాడారు. కానీ, తాజాగా సీఎం హోదాలో.. మాజీ సీఎం వాడిన రండ పదాన్నే.. నేడు రేవంత్‌రెడ్డి అదే కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగింత విషయమై బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈతరుణంలో రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఆరోపణలను ఖండిస్తూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని ఆరోపించారు. ఈ రండ చంద్రశేఖర్‌రావు ఇప్పుడు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నాడని పేర్కొన్నారు. రండ.. అనే పదం ఇద్దరు సీఎంలు వాడారు. కానీ, చాలా మందికి రండ అంటే తెలియదు. దీనికి యాస, భాష ప్రకారం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉపయోగిస్తారు. కానీ, అర్థం మాత్రం ఒక్కటే.. రండ అంటే వేశ్య అని అర్థం. సీఎం హోదాలో ఉండి ఇద్దరు నేతలు ప్రత్యర్థులను వేశ్యగా అభివర్ణించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బూతుపురాణం వాడే నేతలు ఎవరంటే.. ఏపీవైపు చూపించేవారు. కానీ తెలంగాణ నేతుల ఇప్పుడు ఏపీ నేతలతో పోటీ పడుతున్నట్లు కనిపిస్తోంది.తెలంగాణ యాస, భాష పేరుతో ఉద్యమ సమయంలో కేసీఆర్.. బూతు పదాలను కూడా ఇక్కడ ఇలాగే అంటా అని సర్దిచెప్పుకున్నారు. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి అయ్యాక కూడా అదే భాష వాడడంతో రాజకీయాల్లో బూతు వాడకం పెరిగింది. యథారాజ తథా ప్రజ అన్నట్లు.. నాయకుడు ఎలా ఉంటే కార్యకర్తలు అలాగే వ్యవహరిస్తారు అన్నట్లు బీఆర్ఎస్ నాయకులు కూడా బూతులు మాట్లాడడం నేర్చుకున్నారు. ఇక ఇప్పుడు ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎంను నోటికి వచ్చినట్లు మాట్లాడడమే కాకుండా చెప్పు చూపించే వరకు వచ్చాడు. దీంతో పరిస్థితి చూస్తుంటే.. రాజకీయాల్లో బూతుల్లో ఏపీని మించడంతోపాటు, దాడులు కూడా చేసుకునే పరిస్థితి వస్తుందేమో అని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బ్ల(డ్)డీ బిజినెస్!

మొదటిపేజీ తరువాయి..

ఐ హాస్పిటల్లో ఉన్న న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్, కర్నూలు జిల్లా ధర్మపేటలోని భాగ్యనగర్‌లో ఉన్న ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు నుంచి అక్రమంగా రక్తం సేకరిస్తున్నట్టు డీసీఏ అధికారుల వద్ద రాఘవేంద్ర నాయక్ అంగీకరించారు. తెలంగాణ, ఏపీలోని పలు బ్లడ్ బ్యాంకుల నుంచి ఒక్కో యూనిట్ రక్తాన్ని 700 రూపాయలకు కొనుగోలు చేసి 3,800 వరకు విక్రయిస్తున్నట్టు కనుగొన్నారు. ఇలా రాఘవేంద్ర 2016 నుంచి ఆరువేల యూనిట్లకుపైగా రక్తాన్ని అక్రమంగా సేకరించి ప్లాస్మా, సీరం విక్రయించినట్టు డీసీఏ అధికారులు గుర్తించారు. విశాఖపట్నంలోని ఆక్టిమస్ బయోసైన్స్, హైదరాబాద్ ఐడీఏ బొల్లారంలోని క్లియాన్స్ ల్యాబ్స్, పుణేలోని క్లినోవి రీసెర్చ్ ప్రై.లిమిటెడ్, బెంగళూరులోని జీ7 సినర్జీస్ ప్రై.లిమిటెడ్, మైక్రో ల్యాబ్స్, నార్విచ్ క్లినికల్ సర్వీసెస్ ప్రై.లిమిటెడ్, ఐడీఏ మల్లాపూర్‌లోని శిల్పా మెడికా లిమిటెడ్, మదీనగూడలోని జెన్‌రైస్ క్లినికల్ ప్రై.లిమిటెడ్, చర్లపల్లిలోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్‌లకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల సోదాల్లో భాగంగా హెచ్ఐవీ, ఇతర టెస్టింగ్ కిట్‌లు, పలు డాక్యుమెంట్లు స్వాదీనం చేసుకున్నరు. ఇల్లీగల్ గా డ్రగ్ మెయింటైన్ చేసున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ పూర్తి స్థాయి నిఘా ఉందని డ్రగ్ సంబంధించి పర్మిషన్ తీసుకొని నిల్వ ఉంచాలని, లీగల్ గా మెయింటైన్ చేయాలని, లేకుంటే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరిస్తున్నారు.



# కౌన్సిలర్ ఆస్తులపై అటవీశాఖ దాడులు

- ఫారెస్ట్ భూముల్లో పౌల్ట్రీఫాం నిర్వహణే కారణం?
- కోళ్ల ఫారం, మామిడితోట జేసీబీలతో ధ్వంసం

**భద్రాద్రి - ప్రభాతసూర్యుడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం పోలపల్లి సమీపంలో ఉన్న కొండపల్లి సరిత, కొండపల్లి మనీలా భూములపై అధికారులు దాడులు నిర్వహించారు. రాత్రి సర్వే పేరుతో అధికారులు కొండపల్లి భూముల మీదికి వెళ్ళి క్రమంలో కొండపల్లి కుటుంబం అడ్డుకున్నది. ఆందోళన తీవ్రతరం కావడంతో ఫారెస్ట్ అధికారులు వెనుతిరిగారు. ఈరోజు ఉదయాన్నే పోలీస్ ఫోర్స్ తో భూమిలో నిర్మాణం చేసి ఉన్న కోళ్ల ఫారం పై దాడులు ప్రారంభించారు. పోలంపల్లి సమీపంలోని 549 సర్వే నంబర్ గల భూమిలో ఉన్న ఇరువై ఎకరాల భూమిలో ఫారెస్ట్ పరిధిలో ఉందని ఫారెస్ట్ అధికారులు ఈ దాడులకు పాల్పడినట్లు తెలుతున్నారు. స్థలంలో నిర్మాణం అయి ఉన్న దాన్ని మొత్తం జెసిబి తో పోలీస్ ఫోర్స్ తో కొండపల్లి సరిత, మనీలా భూమిలో నాటిన మామిడి తోటను ధ్వంసం చేశారు. తమకు హక్కు పత్రాలు ఉన్న అన్యాయంగా తమ భూములను స్వాధీనం చేసుకునేందుకు ఫారెస్ట్ అధికారులు దాడులు చేశారని కొండపల్లి కుటుంబము ఆరోపిస్తుంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అవిశ్వాస తీర్మానంలో కొండపల్లి సరిత భర్త గణేష్ కీలక పాత్ర పోషించి.. కాంగ్రెస్ పార్టీ నేతలను మంత్రులను ముప్పు తిప్పలు పెట్టిన నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నాయని బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై క్షపూరిత చర్యలకు పాల్పడుతుందని కొండపల్లి కుటుంబం ఆరోపిస్తుంది.

# దోచుకో.. దాచుకో!

- సొంత రాష్ట్రంలోనూ తగ్గని దోపిడీ
- పాలకుల బాటలో ప్రభుత్వ అధికారులు
- లెక్కకు మించిన ఆస్తులకు పడగలు
- వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- అక్రమార్జన కేసులతో గులాబీల్లో గుబులు



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణ సంపదను, ఉద్యోగాలను, నీళ్లను ఆంధ్రులు దోచుకుపోతున్నారన్న ఉద్దేశం నుంచే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైంది. స్వపరిపాలన, ఇక్కడి నిధులు ఇక్కడే ఖర్చు చేయాలని, నీళ్లను తెలంగాణ భూములకు మళ్లించాలని, ఉద్యోగాల్లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని 60 ఏళ్లు జరిగిన ఉద్యమంతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది. అయితే అప్పుడు ఆం ధ్రోళ్లు మన సంపద దోచుకుపోతున్నారని ఉద్యమం చేసిన నేతలే.. ఇప్పుడు తెలంగాణ సంపదను దోచుకున్నారు. దోచుకుంటు న్నారు. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్‌పై జరిపిన ఏసీబీ దాడులతో బీఆర్ఎస్ డొంక కదులుతున్నట్లు తెలుస్తోంది. ఒక డైరెక్టర్ స్థాయి అధికారి ఇంట్లో కిలోలకు కిలోల బంగారం, నోట్ల కట్టలు, విలువైన వస్తువులు పట్టుబడడంతో అధికారులు కూపీ లాగుతున్నారు. తాజాగా హైదరాబాద్ శివారులోని వట్టినాగులపల్లిలో 125 ఎకరాల భూమి కూడా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అనధికారికంగా ఇప్పటి వరకు ఏసీబీ సుమారు వెయ్యి కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది.ఇక తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ కూడా భారీగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫార్మసిటీ వస్తుందన్న విషయం తెలుసుకుని, దానికి కిలోమీటర్ దూరంలో 25 ఎకరాల భూమిని తన భార్య పేరిట కొనడమే కాకుండా, తన బంధువుల పేరిట మరో 120 ఎకరాల భూములు కొనుగోలు చేశాడు. బాలకృష్ణ తర్వాత ఏసీబీ టార్గెట్ సోమేశ్‌కుమారే అన్న చర్చ కూడా జరుగుతోంది.తెలంగాణలో ఉన్నతస్థాయి హోదాలో ఉండి నెలనెలా లక్షల రూపాయల ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటున్న అధికారులే వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ పెద్దల అండ లేకుండానే అధికారులు ఈ విధంగా అక్రమాలకు పాల్పడ్డారా అన్న చర్చ జరుగుతోంది. అధికారులే వందల కోట్లు వెనకేసుకుంటే.. నేతలు ఎంత వేనకేసి ఉంటారని చర్చించుకుంటున్నారు. నాడు ఆంధ్రాపాలనకు వ్యతిరేకంగా పోరాడిన కేసీఆర్ పాలనలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. కానీ కేసీఆర్ ఎలాంటి విచారణ చేపించలేదు. ఇప్పుడ అధికారం కోల్పోయాక.. అక్రమార్కులు ఒక్కొక్కరుగా బయట పడుతున్నారు. ఇంకా ఎంత మంది బయటకు వస్తారో అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215